క్లుప్తంగా

వసతుల కల్పనలో యాజమాన్య నిర్లక్ష్యం



విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్

రామగిరి: పాఠశాలలో మౌళిక వసతుల కల్పనలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. సెంటినరీకాలనీలోని ఓ ప్రైవేట్ పాఠశాలను గురువారం ఆయన పరిశీలించారు. పాఠశాలలో సరైన వసతులు కల్పించడం లేదని సింగరేణి కార్మికులు జెడ్పీ చైర్మన్‌కు తెలపగా పాఠశాలను సందర్శించి వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గుర్తింపు సంఘం నాయకులు పాఠశాలను పర్యవేక్షిస్తూ ఉండాలని, నెల రోజుల్లోగా పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించేలా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు మ్యాదరబోయిన కుమార్‌యాదవ్, నాయకులు దామెర శ్రీనివాస్, ఇసంపల్లి రమేశ్, బొడిగె క్రాంతి, ప్రదీప్, కుడిది వేణు, బర్ల కనకయ్య, కన్నూరి స్వామి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ సంపత్‌రావు

ముత్తారం: మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన తాడూరి లక్ష్మీరాజమ్మకు మంజూరైన రూ.24వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం సర్పంచ్ వేల్పూరి సంపత్‌రావు అందజేశారు. జెడ్పీచైర్మన్ పుట్టమధు ఆదేశాల మేరకు బాధితురాలికి చెక్కు అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మెంగని తిరుపతి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు అద్దూరి భాస్కర్, తదూరి కిషన్, కుమార్, రాజాబాబు, నరేశ్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న నాయకులు

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లెలో నిర్మించిన నల్లపోచమ్మ గుడికి జెడ్పీచైర్మన్ పుట్ట మధు రూ.10వేలు విరాళంగా పంపించగా గురువారం గుడి కమిటీ సభ్యులకు అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సర్పంచ్ తాటికొండ శంకర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, గడప కృష్ణమూర్తి, బాద్రపు మల్లేశ్, ఉపసర్పంచ్ జాబు సతీశ్ పాల్గొన్నారు.

బీసీబంధు అందరికీ వర్తింపజేయాలి



మాట్లాడుతున్న బండారు సదానందం

రామగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీబంధు పథకం అన్ని కులాలకు వర్తింపజేయాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ దళితబంధు, బీసీబంధు అందజేయాలని కోరారు. నాయకులు రొడ్డ బాపు, తిరుపతిరెడ్డి, మేడగోని రాంచందర్, తాళ్లపల్లి చంద్రయ్య, శంకర్‌గౌడ్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

జూలపల్లి: వర్షాలు ఎక్కువగా పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు వ్యాధుల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాల్లోని బావుల్లో, వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీవో కిరణ్, ఏపీవో సదానందం, కార్యదర్శులు ఉన్నారు.

యువతను ఓటరుగా నమోదు చేయాలి

ఎలిగేడు: మండలంలో 18ఏళ్లు నిండిన యువతను ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్ స్వర్ణ బీఎల్‌వోలను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమె బీఎల్‌వోలతో సమావేశం జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరుగా నమోదైన వారిలో ఏమైనా దరఖాస్తు ద్వారా సవరణ చేయాలని సూచించారు. ఆర్‌ఐలు శైలజ, రజిత, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

అమ్మో.. మొగిపురుగు

- అధిక వర్షపాతం, మబ్బులు, తేమతో దెబ్బతిన్న వరి
- ఆందోళనలో రైతులు
- పట్టించుకోని వ్యవసాయ అధికారులు



హరిపురంలో వరిపంటకు సోకిన మొగిపురుగు



వరికి పట్టిన మొగిపురుగు

ఓదెల: మండలంలో వరిపంటకు మొగిపురుగు తెగుళ్లు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని హరిపురం, ఓదెల, ఉప్పరపల్లె, గుంపుల, లంబాడితండా, నాంసానిపల్లె, పిట్టలఎల్లయ్యపల్లె గ్రామాల్లో 3వేల ఎకరాల వరిపంటకు మొగిపురుగు సోకడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు.

మండలంలో 50వేలకు పైగా వరిసాగు

మండలంలో వర్షాకాలంలో దాదాపు 50వేలకు పైగా వరిపంట సాగు చేశారు. ఈసారి అధిక వర్షపాతం నమోదు కావడంతో వరిపంటలకు మొగిపురుగు సోకినట్లు రైతులు వాపోతున్నారు. దీనికి తోడు మబ్బులు, అధిక తేమ, వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో వరిపంటకు మొగిపురుగు సోకిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొగిపురుగు తెగుళ్లతో ఆందోళన చెందుతున్నప్పటికీ వ్యవసాయాధికారుల అడ్రస్ లేదని రైతులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో రైతులకు తెగుళ్ల నివారణకు వ్యవసాయాధికారులు సలహాలు ఇవ్వడం లేదని పలు గ్రామాల రైతులు చెప్తున్నారు. వరిపంట సాగుకోసం ఎకరానికి రూ.30వేల పెట్టుబడితో సాగుచేసినా తగిన ఫలితం లేదని రైతులు దిగులు చెందుతున్నారు. శాస్త్రవేత్తలు వరిపంట పొలాలను పరిశీలించి తెగుళ్ల నివారణకు సూచనలు ఇవ్వాలని మండల రైతులు కోరుతున్నారు.

పంటలు దెబ్బతిన్నాయి



ఓదెల మండలంలో పలు గ్రామాల్లో వరిపంటలకు మొగిపురుగు తెగుళ్లు సోకి పంటలు దెబ్బతిన్నాయి. శాస్త్రవేత్తలు వరిపంటలపై పరిశోధన జరపాలి. రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అధిక వర్షపాతం నమోదుతో వరిపంటలు చేతికి రాకుండా పోయాయి.

– బీరం అనిల్, రైతు, హరిపురం

ప్రభుత్వమే ఆదుకోవాలి



మూడు ఎకరాల్లో వరిపంట సాగు చేశాను. ప్రస్తుతం మొగిపురుగు సోకడంతో పంట దెబ్బతిన్నది. మార్కెట్లో దొరికిన మందులు స్ప్రే చేసినా ఫలితం లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి. వ్యవసాయాధికారులు క్షేత్ర ప్రదర్శన చేయాలి.

– కాశవేని చేరాలు, రైతు, గోపరపల్లె

కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా బీజేపీ రాస్తారోకో



పెద్దపల్లిరూరల్: బస్టాండ్ వద్ద రాస్తారోకో



సుల్తానాబాద్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



మంథని: నిరసన తెలుపుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో తలపెట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ గురువారం పెద్దపల్లిలో బీజేపీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయులు రాజీవ్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోని కూనారం క్రాస్‌రోడ్డు వద్ద బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్గీయులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

మంథని: మంథని ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, రామగిరి మండల ఇన్‌చార్జి ఎడ్ల సదాశివ్ ఉన్నారు.

అరెస్టు చేయడం సమంజసం కాదు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో గురువారం సీఎం కేసీఆర్, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేతరాజు రమేశ్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం మహిపాల్‌రెడ్డి, అధ్యక్షుడు ఎల్లంకి రాజు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

ఓదెల: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసినందుకు గాను ఓదెలలో బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

అనుమతిలేని హోర్డింగ్‌లను తొలగించండి

కోల్‌సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండీ.ముస్తఫా, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లపెల్లి యుగేందర్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తపాలా బీమా.. కుటుంబానికి ధీమా

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తపాలా బీమాతో కుటుంబాలకు ధీమా ఉంటుందని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. ప్రమాదవశాత్తు చల్ల వెంకటేశ్వర్లు మరణించగా అతడి కుటుంబానికి తపాలాశాఖ ద్వారా మంజూరైన రూ.10లక్షల బీమా చెక్కును గురువారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. కేవలం రూ.396 ప్రీమియంతోనే రూ.10లక్షల బీమా సాయం ఆ కుటుంబానికి దక్కిందన్నారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ సునీల్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, మోహన్, అజారుద్దీన్, శ్రీనివాస్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్

ముస్త్యాలకు బస్సు నడపాలి

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి బస్సు నడపాలని కోరుతూ సర్పంచ్ లావణ్య గోదావరిఖని ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణకు వినతిపత్రం అందించారు. ముస్త్యాల, సుందిళ్ల గ్రామాలకు రావాల్సిన ఆర్టీసీ బస్సు 20రోజుల నుంచి రావడం లేదని విద్యార్థులు, గ్రామ ప్రజలు తెలపడంతో వెంటనే సర్పంచ్ స్పందించి గోదావరిఖని డిపోకు వెళ్లి మేనేజర్‌తో మాట్లాడారు. విద్యార్థులు, గ్రామస్తులు బస్సు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్పందించిన డిపో మేనేజర్ బస్సు నడపాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.



వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ లావణ్య

పుట్టినరోజున నేత్రదానానికి అంగీకారం

కోల్‌సిటీ: గోదావరిఖని ద్వారకనగర్‌కు చెందిన కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ మేనేజర్ కేపీ శ్రీనివాస్ గురువారం తన పుట్టినరోజు సందర్భంగా మరణానంతరం నేత్రదానం చేస్తానని అంగీకరించారు. ఆయన భార్య భాగ్యలక్ష్మి కూడా నేత్రదానం చేస్తానని ప్రకటించారు. ఈ దంపతులకు గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన పత్రం అందజేశారు. స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారు దయానంద్ గాంధీ, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, శంకర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రామగిరి: ఆర్జీ–3 డివిజన్, ఏపీఏ ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 2023–24 నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్‌వోటూ జీఎం రఘుపతి, చీఫ్ కోఆర్డినేటర్‌గా పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సెక్రటరీగా సునీల్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నరేందర్‌రెడ్డి, కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

ఆర్థిక చేయూత

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని బాపూజీనగర్‌కు చెందిన కొనరి సతీశ్ ఇటీవల మృతి చెందాడు. కాగా అతని కుటుంబానికి అఖిల గాండ్ల మహిళామణుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.22వేల విలువైన పోస్టాఫీసు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను గురువారం అందజేసినట్లు మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సర్వ సుహాసిని తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అన్నపూర్ణ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. పోస్టుమాస్టర్ రవి, మహిళా సంఘం సభ్యులు, సతీశ్ తదితరులు ఉన్నారు.

జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి సహకరించండి

పెద్దపల్లిరూరల్: జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర గ్రంథాలయసంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ కార్యాలయంలో చైర్మన్‌ను కలిసి విన్నవించారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సై విజేందర్

సుల్తానాబాద్‌రూరల్: గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ జగదీష్ అన్నారు. పట్టణంలోని నరహరి ఫంక్షన్ హాల్‌లో గురువారం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ నవరాత్రుల్లో భాగంగా గణేశ్ ఉత్సవాలను సామరస్యంగా, శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే ముందు పోలీసుల సూచనలు, జాగ్రత్తలు పాటించడంతో పాటు అనుమతి పొందాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో ఎస్సైలు విజేందర్, శ్రీనివాస్, శ్రీధర్, వెంకటకృష్ణ, ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం వితరణ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం రూ.లక్ష విలువ చేసే ప్యూరిఫైర్ వాటర్ యంత్రాన్ని వితరణ చేశారు. వీరిని హెచ్‌ఎం శైలజ, సర్పంచు కాసర్ల తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. పూర్వ విద్యార్థులు వేముల శ్రీనివాస్, కొలిపాక రమేశ్, కడెం కుమార్, కర్ర ప్రశాంత్, ఎండీ యాసిన్, కనకమల్ల రత్నాకర్, మాదాసు రాకేశ్, చిక్కుల తిరుపతి, బీమరి సురేశ్, శ్రీపతి నరేందర్, మాదాసు రాకేశ్, కాటం సత్యనారాయణ ఉన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ధర్మారం: మండలంలోని నందిమేడారం తెలంగాణ గురుకులం బాలుర పాఠశాలలో అతిథి బోధన ఉపాధ్యాయులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు. విద్యాలయంలో ఖాళీగా ఉన్న పీజీటీ ఆంగ్లం1, పీజీటీ తెలుగు 1, పీజీటీ గణితం1 బోధించడానికి ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువకుల నుంచి దరఖాస్తు చేయాలని ఆమె సూచించారు. ఈ నెల 16న విద్యాలయంలో డెమోకు రాగలరని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు 77021 00881 నెంబర్‌లో సంప్రదించగలరని సూచించారు.

బీజేపీలోకి కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ తన వర్గీయులతో కలిసి బీజేపీ తీర్థం తీసుకోనున్నారు. ఇటీవల భారీ కాన్వాయ్‌తో వెళ్లి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసివచ్చారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్.. పెద్దపల్లి నుంచి అసెంబ్లీ స్థానాన్ని ఆశిస్తున్నారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో గురువారం పర్యటించగా ఆయన మద్దతుదారులు ఘనంగా స్వాగతించారు. వచ్చే వారంలో బీజేపీలో చేరుతానని, పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎన్నికల్లో పోటీ చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

గణేశ్ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా, ఘనంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి సహకరించాలని అన్నిశాఖల అధికారులను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పోలీస్, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్, మున్సిపల్ తదితర సంస్థల అధికారులతో గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతుందన్నారు. ఉత్సవాల నిర్వహణలో తలెత్తే సమస్యలు పరిష్కరించడానికి వీలుగా మున్సిపల్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అధికారులు సభ్యులుగా నైన్‌మెన్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ తుల శ్రీనివాసరావు, నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, కార్పొరేటర్లు, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ కృపాబాయి, ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులు వసంత్ కుమార్, రామిరెడ్డి, యుగంధర్‌రావు, వంశీకృష్ణ, సీఐలు ప్రమోద్‌రావు, ప్రసాద్‌రావు, వేణుగోపాల్, చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష

గోదావరిఖని: సీఎం కేసీఆర్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలంలోని బసంత్‌నగర్‌కు చెందిన సీనియర్ నాయకులు పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. పాలకుర్తి మండలం బసంత్‌నగర్ సీనియర్ నాయకులు గండికోట కుమార్ ఆధ్వర్యంలో వీఎఎస్ఎస్ చైర్మన్ తిరుపతి, బసంత్‌నగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తగరం మధునయ్య, పలు సంఘాల నాయకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ జనగామ కవిత, సరోజిని, నాయకులు చెర్కు బుచ్చిరెడ్డి, కౌశిక్‌హరి, నారాయణదాసు, మారుతి పాల్గొన్నారు.

హిందీ భాషా దినోత్సవం

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలలో గురువారం హిందీభాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో హిందీ దివస్ నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

గోదావరిఖని: పట్టణంలోని ఆర్జీ–1 సింగరేణి పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయులు హెప్సీ, జి.కుమారస్వామి, హెచ్‌ఎం బి.శ్రీనివాస్, స్వర్ణలత పాల్గొన్నారు.



హిందీ దివస్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓట్లు అడిగే హక్కు లేదు

సుల్తానాబాద్: ఎన్నికల హామీల అమలులో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓట్లు అడిగే హక్కు లేదని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పట్టణంలోని సాయిరాం గార్డెన్‌లో బుధవారం బీఎస్పీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు, జూలపల్లి, మండలాల్లోని పలు పార్టీల నుంచి 500 మందికి పైగా పార్టీలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా అధ్యక్షుడు గొట్టె రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్‌పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి బాబు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నార్ల గోపాల్‌యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాత్తూరి అనిల్, అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్, సుల్తానాబాద్ మండలం కోశాధికారి అల్లపు చంద్రశేఖర్, సీపెల్లి కొమురయ్య, బీఎస్పీ నాయకులు సంపత్, నవీన్, మహేశ్, నిఖిల్‌కుమార్ యాదవ్, పిట్టల శివ, దొడ్డి అశోక్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

బీఎస్పీ ఇంటింటా ప్రచారం

జూలపల్లి: మండల కేంద్రంలో బీఎస్పీ నాయకులు గురువారం ప్రచార ఇన్‌చార్జి అంజలి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన బిడ్డ దాసరి ఉషను గెలిపించాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

✦ క్రీడలతో ఉజ్వల భవిష్యత్

జ్యోతినగర్: విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక సుజాత అన్నారు. గురువారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఎస్‌జీఎఫ్ ఉమ్మడి రామగుండం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో అండర్ 14, 17 విభాగంలో బాలురకు పోటీలు నిర్వహించారు.

✦ వర్షం కారణంగా క్రీడలు వాయిదా

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీహైస్కూల్లో గురువారం నిర్వహించాల్సిన ఎస్‌జీఎఫ్ అండర్ 14, 17 క్రీడలు వర్షం కారణంగా వాయిదా వేసినట్లు ఎంఈవో ఆరెపల్లి రాజయ్య తెలిపారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పిదప తిరిగి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

✦ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామగుండం: ధర్మారం మండల కేంద్రం నుంచి వివిధ సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా అయ్యే 130 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టనున్న దృష్ట్యా జిల్లా పరిధిలోని ఆకెనపల్లి, బసంత్‌నగర్, పుట్నూర్, మారేడుపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని అంతర్గాం మండల ట్రాన్స్‌కో ఏఈ శంకర్ తెలిపారు.

✦ వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మడక, కనగర్తి, పొత్కపల్లి, గుంపుల గ్రామాల్లో ఎస్సై నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

✦ అగ్రకుల పార్టీల దిష్టిబొమ్మ దహనం

మంథని: ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మంథనిలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ అగ్రకుల పార్టీల దిష్టిబొమ్మను దహనం చేశారు. 7శాతం లేని అగ్రకులాలు ఏడు పార్టీలకు నాయకత్వం వహించడం ఏంటని పార్టీ నాయకుడు చిట్యాల శ్రీనివాస్ అన్నారు. నాయకులు కోర్లాళ శ్యాం, పేట మహేశ్, రవీందర్, శ్రీకాంత్, రమేశ్, ప్రణీత్, మల్లేశ్, సుశాంత్ ఉన్నారు.

✦ పదోన్నతి పొందిన అధికారికి సన్మానం

గోదావరిఖని: డీజీఎం నుంచి ఏజీఎంగా పదోన్నతి సాధించిన ఆర్జీ–1 పర్సనల్ అధికారి సీహెచ్ లక్ష్మీనారాయణను గురువారం సన్మానించారు. జీఎం కార్యాలయంలోని చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో సింగరేణి ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు జనగామ శంకర్, దేవాచారి, రాజ్‌కుమార్, సతీశ్, మహేశ్, కిషోర్ పాల్గొన్నారు.


✦ అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

గోదావరిఖని: సూర్యాపేటలోని యాదవ బిడ్డ కొట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన కేసులను ఉపసంహరించాలని రామగుండం పట్టణ యాదవ సంఘం నాయకులు పాతిపెల్లి రవి, గుంపుల ఓదెలు, అంబటి నరేశ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాదవబిడ్డపై అక్రమ కేసులు పెట్టి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. నాయకులు మల్లేశ్, పద్మ ఉన్నారు.

✦ మంత్రపురిలో పొలాల అమవాస్య

మంథని: పొలాల అమవాస్య వేడుకలను మంత్రపురి వాసులు గురువారం వైభవంగా నిర్వహించారు. మంథనిలోని గ్రామ దేవతలకు పూజలు చేశారు. పశువులను అలంకరించి పూజలు చేసి పుర వీధుల్లో ఊరేగించారు.

ఉద్యోగులపై వేధింపులు ఆపాలి



సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు, పాల్గొన్న నాయకులు

మంథని: సమ్మెలో పాల్గొంటున్న ఉద్యోగులపై అధికారులు వేధింపులు ఆపాలని గురువారం మంథనిలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సమ్మె విరమించాలని అంగన్‌వాడీ టీచర్లకు ఫోన్లు చేసి ఒత్తిడి చేస్తున్నారని, కేంద్రాల తాళాలు పగులగొడుతున్నారని సీఐటీయూ నాయకులు బూడిద గణేశ్, జ్యోతి అన్నారు. కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజారాణి, శోభ, సుగుణ, హరిత, కృష్ణకుమారి ఉన్నారు.